1న శ్రమదాన్-స్వచ్ఛత : కలెక్టర్

ప్రజాశక్తి - ఏలూరు

మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని స్వచ్ఛత కోసం ఒక గంట శ్రమదాన్ పేరుతో జిల్లావ్యాప్తంగా అక్టోబరు 1న ఆదివారం పరిశుభ్రత కార్యక్రమంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ కోరారు. అక్టోబరు 1న ఆదివారం ఉదయం 10 గంటలకు సమిష్టిగా ఈ కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. దీనికి సంబంధించి సంబంధిత జిల్లా అధికారులు, మండల, గ్రామ పంచాయతీ, గ్రామస్థాయిలో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు తమ క్షేత్ర సిబ్బందికి అవసరమైన ఆదేశాలు ఇవ్వాలని సూచించారు. స్వచ్ఛత కోసం ప్రతిఒక్కరూ ఒకగంట పాటు శ్రమదాన్ కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్యంగా మార్కెట్లు, రైల్వేట్రాక్, పర్యాటక కేంద్రాలు, నీటివనరులు, జనసముదాయ ప్రాంతాల్లో చేపట్టేలా చూడాలన్నారు.

ఎందుకింత కక్ష...!

ఏలూరు టూటౌన్ పోలీసు స్టేషన్‌లో డిఎన్‌విడి.ప్రసాద్

జిల్లాలో శృతిమించుతున్న పోలీసుల వైఖరి

కార్మిక సంఘాల నాయకులపై కక్ష సాధింపు

నిరసనలకు పిలుపు లేకపోయినా అరెస్టులు, నిర్బంధం

సిఐటియు నేత డిఎన్‌విడి.ప్రసాద్‌పై కక్షపూరిత చర్యలు

నిరసనల సమయంలోనూ నిరంకుశ వైఖరితో ముందుకు

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

చట్టాలతో పని లేదు.. రాజ్యాంగ హక్కులతో సంబంధం లేదు.. ప్రజలకు అండగా ఉండాల్సిన పోలీసులే కక్ష సాధింపులకు దిగుతూ కార్మిక సంఘాల నాయకులను వేధిస్తున్న పరిస్థితి నెలకొంది. సిఐటియు ఏలూరు జిల్లా ప్రధాన కార్యదర్శి డిఎన్‌విడి.ప్రసాద్ పట్ల మంగళవారం పోలీస్ అధికారులు వ్యవహరించిన తీరే అందుకు ప్రత్యక్ష నిదర్శనంగా చెప్పొచ్చు. ప్రజా సమస్యలపై నిరసనలు తెలపడం రాజ్యాంగం కల్పించిన హక్కు. అసలు సమస్యలపై మాట్లాడటమే తప్పన్నట్లు ప్రభుత్వం వ్యవహరిస్తోంది. పోలీసులను రంగంలోకి దింపు నిరసనకారులపై ఉక్కుపాదం మోపుతోంది. ప్రభుత్వానికి వంతపాడుతూ పోలీస్ అధికారులు మరింత రెచ్చిపోయి వ్యవహరిస్తున్నారు. వేతనాలు పెంచాలని, ఉద్యోగ విరమణ సదుపాయాలు కల్పించాలని, ఫేస్‌యాప్‌ల ఇబ్బందులను తొలగించాలని సోమవారం విజయవాడలో నిరసన కార్యక్రమానికి అంగన్‌వాడీ యూనియన్లు పిలుపునిచ్చాయి. గత ప్రభుత్వాల హయాంలో ఎప్పుడు చూడని విధంగా వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఉద్యమకారులపై పోలీసులను ఉసిగొల్పి తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. అంగన్‌వాడీల సమస్యలపై నిరసనలకు సమాయత్తమైన ఆ సంఘ నాయకులు, కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులపైనా పోలీసులు నిరంకుశంగా నిర్బంధకాండకు దిగారు. ముందురోజు ఆదివారమే జిల్లాలో దాదాపు వెయ్యి మందికి నోటీసులిచ్చి ముందస్తు అరెస్టులు చేశారు. సోమవారం అంగన్‌వాడీలను ఎక్కడికక్కడే అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్లకు తరలించారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి డిన్‌విడి ప్రసాద్ ఆందోళనలో పాల్గొనేందుకు ముందుగానే విజయవాడకు చేరుకున్నారు. సదరు నాయకుడిని ముందస్తు అరెస్టు చేసేందుకు పోలీసులకు దొరకకపోవడంతో తీవ్ర కక్ష సాధింపులకు దిగారు. అంగన్‌వాడీల నిరసన కార్యాక్రమం సోమవారం అయిపోయినప్పటికీ పోలీసుల దాష్టీకం ఆగలేదు. మంగళవారం డిఎన్‌విడి.ప్రసాద్‌ను అరెస్టు చేసి ఏలూరు టుటౌన్ పోలీస్‌స్టేషన్‌లో నిర్బంధించారు. అదేమని ప్రశ్నిస్తే ఎపి ఉద్యోగ పోరాట సమితి ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమానికి వెళ్లకుండా ముందస్తు అరెస్టు చేసినట్లు పోలీసులు చెప్పడం హాస్యాస్పదం. సిఐటియు నాయకులకు, ఎపి ఉద్యోగ పోరాట సమితి నాయకులకు మధ్య తేడా కూడా పోలీసులకు తెలియకుండాపోయింది. పోలీసులు చెబుతున్నవని కట్టుకథలని స్పష్టంగా అర్థమవుతోంది. అంగన్‌వాడీ నిరసనలకు సంబంధించిన నిర్బంధంలో డిఎన్‌విడి.ప్రసాద్ దొరకకపోవడంతో, తర్వాత రోజు మంగళవారం కక్షసాధింపు ధోరణికి దిగినట్లు పోలీసుల మాటలు స్పష్టం చేస్తున్నాయి. ప్రజల సమస్యలపై పోరాడే ఉద్యమకారులపై పోలీసులు వ్యవహరిస్తున్న రోజురోజుకీ భయంకరంగా మారుతోంది. సామాన్య ప్రజానీకం రోడ్డుమీదకు రావాలంటేనే భయపడే పరిస్థితి కల్పిస్తున్నారు. పాలకులకు పోలీసులు తొత్తులుగా మారి వ్యవహరిస్తున్నారని జనంలో తీవ్ర చర్చ సాగుతోంది. సోమవారం జంగారెడ్డిగూడెంలో జరిగిన అంగన్‌వాడీల నిరసనలో అక్కడి పోలీసులు మహిళల పట్ల వ వ్యవహరించిన తీరు సైతం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. సమస్యలపై నిరసనకు పిలుపునిస్తున్న ఉద్యోగులు, సంఘాల నాయకులపైనా పోలీసుల దుందుడుకు వైఖరి శృతిమిస్తోందనే చర్చ జనాల్లో సాగుతోంది. ఇదే పరిస్థితి కొనసాగితే పోలీస్ వ్యవస్థపై సామాన్య ప్రజానీకానికి గౌరవం అనేది లేకుండాపోయే ప్రమాదం ఉంది. దీనిపై పోలీసు ఉన్నతాధికారులు ఎలా స్పందిస్తారో వేచిచూడాలి.

ఆందోళనలు లేకపోయినా నిర్బంధమా

సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి విమర్శ

ఏలూరు అర్బన్: అంగన్వాడీల చలో విజయవాడ కార్యక్రమం సోమవారం ముగిసినా, మంగళవారం కూడా సిఐటియు నాయకులపై నిర్బంధం ప్రయోగించడాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి తీవ్రంగా ఖండించారు. మంగళవారం ఉదయం సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి డిఎన్‌విడి.ప్రసాద్‌ను ఏలూరు టూటౌన్ పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌లో నిర్బంధించిన విషయం తెలియగానే సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి టుటౌన్ పోలీస్‌స్టేషకు వెళ్లారు. ఎటువంటి ఆందోళనా కార్యక్రమం లేకపోయినా సిఐటియు నాయకులను ఈ విధంగా అరెస్టు చేయడం ఏమిటని పోలీసులను రవి ప్రశ్నించారు. రెండురోజులపాటు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్ ఏలూరులో దొరకనందుకు, బుధవారం టూటౌన్ స్టేషన్లో నిర్బంధించడం అన్యాయమని అన్నారు. వైసిపి ప్రభుత్వ హయాంలో ప్రజలు శాంతియుతంగా తమ హక్కుల కోసం నిరసన తెలియజేయనీయడం లేదని విమర్శించారు. వైసిపి ఇదే విధంగా ప్రజా ఉద్యమాలపై నిర్బంధాన్ని అమలు చేస్తే రానున్న ఎన్నికల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. తక్షణమే అరెస్టు చేసిన వారిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి పి.కిషోర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పివి.రామకృష్ణ, సిఐటియు నాయకులు జె.గోపి, జి.రవీంద్ర పాల్గొన్నారు.

ప్రసాద్ నిర్బంధం దారుణం: సిఐటియు

అంగన్వాడీల ఆందోళన ముగిశాక సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి డిఎన్‌వి.ప్రసాద్‌ను కారణం లేకుండా పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లడాన్ని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.లింగరాజు, ఉపాధ్యక్షులు బి.సోమయ్య తీవ్రంగా ఖండించారు. మంగళవారం స్థానిక సిఐటియు కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ అంగన్వాడీల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం సోమవారం జరిగిన విజయవాడ మహాధర్నాలో ప్రసాద్ పాల్గొన్నారనే కారణంతో కక్షపూరితంగా పోలీసులు వ్యవహరించడంపై విస్మయం వ్యక్తం చేశారు. ఆయనకు సంబంధం లేని ఎపి ఉద్యోగ పోరాట సమితి కార్యక్రమం పేరుతో ముందస్తు అరెస్టు చేస్తున్నట్లు తెలపడం హాస్యాస్పదంగా ఉందన్నారు. జంగారెడ్డిగూడెంలో సిఐ మహిళల పట్ల అవమానకరంగా ప్రవర్తించారని, మహిళలను ఆయనే చేయి పట్టుకుని లాగేందుకు ప్రయత్నిం చారని ఆరోపించారు. ఇటువంటి దౌర్జన్యకాండను వెంటనే మానుకోవాలని విజ్ఞప్తి చేశారు. న్యాయ మైన సమస్యలు పరిష్కరించాల్సిన ప్రభుత్వం పోలీసుల ద్వారా అమానుష చర్యలకు పాల్పడుతుం దని విమర్శించారు. సమావేశంలో సిఐటియు నాయకులు జె.గోపి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పిడుగుపాటుతో పెనువిషాదం

వరుసకు తల్లీకూతుళ్లు దుర్మరణం

మరొకరికి గాయాలు

దేవమాత

మనీష

ప్రజాశక్తి - చింతలపూడి

పిడుగుపాటుకు పేద కుటుంబాన్ని తీవ్ర విషాదంలోకి నెట్టింది. లింగపాలెం మండలం పాశ్చానగరం తుమ్మంద్రుగూడెంలో మంగళవారం పిడుగుపడి వరుసకు తల్లీ కూతుళ్లయ్యే ఇద్దరు మహిళలు దుర్మరణం పాలయ్యారు. ఈ విషాదకర ఘటనకు సంబంధించి స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. తుమ్మంద్రుగూడెంలో మంగళవారం సొంగా దేవమాత (50), సొంగా మనీషా (20), సొంగా జ్యోత్స్న పొలంలో పనికి వెళ్లారు. ఆ సమయంలో వర్షం రావడంతో సమీపంలోని చెట్టు కిందకు వెళ్లి తలదాచుకున్నారు. అయితే కొద్దిసేపటికే ఆ చెట్టుపై పిడుగుపడి వారంతా కుప్పకూలిపోయారు. దీన్ని గమనించిన స్థానికులు హుటాహుటీన వారిని 108 అంబులెన్స్‌లో చింతలపూడి ప్రభుత్వాసుపత్రికి తరలించగా దేవమాత, మనీషా అప్పటికే మృతి చెందినట్లు గుర్తించారు. జ్యోత్స్న పరిస్థితి విషమంగా ఉండటంతో ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. దీనిపై చింతలపూడి ప్రభుత్వాసుపత్రి వైద్యులు నవీన్‌కుమార్‌ను వివరణ కోరగా పిడుగుపాటుకు గురైన ముగ్గురు మహిళలను 108లో తీసుకొచ్చారన్నారు. వారిలో ఇద్దరు అప్పటికే మృతి చెందారని, మరొకరి పరిస్థితి విషమంగా ఉందన్నారు.

భోరున విలపించిన కుటుంబ సభ్యులు

ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు మహిళలు మృత్యువాత పడటంతో బంధువులు భోరున విలపించారు. మృతదేహాలను చూసేందుకు గ్రామస్తులు పెద్దసంఖ్యలో తరలొచ్చారు.

బాధిత కుటుంబాలను ఆదుకోండి

కలెక్టర్‌కు ఎంఎల్‌ఎ ఫోన్

పిడుగుపాటుకు గురై మృతి చెందిన మహిళల కుటుంబాలను ఆదుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్‌ను ఎంఎల్‌ఎ ఎలిజా కోరారు. సంఘటన విషయం తెలియగానే బాధిత కుటుంబ సభ్యులతో ఎలిజా మాట్లాడి ధైర్యం చెప్పారు. ఆపై కలెక్టర్‌కు ఫోన్ చేసి బాధిత కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

జ్వర బాధితులను ఆదుకోండి : గిరిజన సంఘం

ప్రజాశక్తి - బుట్టాయగూడెం

ఏజెన్సీలో ప్రజలు విష జ్వరాలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు తెల్లం రామకృష్ణ అన్నారు. మంగళవారం స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని గిరిజన సంఘం బృందంగా పరిశీలించారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్యంపై రోగులతో మాట్లాడారు. అనంతరం సివిల్ అసిస్టెంట్ సర్జన్ జనరల్ డాక్టర్ బి.యామిమతో ఆసుపత్రిలో మందులు, వైద్యం అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో మలేరియా, టైఫాయిడ్, డెంగీ జ్వరాలతో ఏజెన్సీ ప్రాంతం వణికిపోతుందన్నారు. దూరప్రాంతాల నుంచి వచ్చి చేరిన రోగులకు భోజన వసతులు ఏర్పాటు చేయాలన్నారు. ఆసుపత్రిలోని జనరేటర్‌ను తక్షణమే రిపేరు చేయాలని కోరారు. బృందంలో గిరిజన సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు కారం భాస్కర్, పోలోజు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రోగులతో మాట్లాడుతున్న గిరిజన సంఘం నాయకులు

జాతీయ లైవ్‌స్టాక్ మిషన్ ఉపయోగకరం

అవగాహనా సదస్సులో జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి

ప్రజాశక్తి - ఏలూరు

ఔత్సాహిక రైతులకు, నిరుద్యోగులకు, వ్యాపార సరళిలో ప్రోత్సహించేందుకు జాతీయ లైవ్‌స్టాక్ మిషన్ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లోని గోదావరి సమావేశ మందిరంలో జిల్లా పశుసంవర్ధకశాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ జి.నెహ్రూబాబు అధ్యక్షతన పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో జాతీయ లైవ్‌స్టాక్ మిషన్ జిల్లాస్థాయి అవగాహనా సదస్సు నిర్వహించారు. సదస్సులో ముఖ్యఅతిథి జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పశు సంవర్ధక శాఖ వారు గ్రామీణస్థాయిలో పశుపోషణ ద్వారా ఆర్థిక పురోగతికి జాతీయ లైవ్‌స్టాక్ మిషన్ నిధులతో 2021 నుండి 2025-26 సంవత్సరాల కాలపరిమితిలో ఔత్సాహిక రైతులను వ్యాపార సరళిలో ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకున్నారని అన్నారు. ఈ పథకం ద్వారా గొర్రెలు, మేకలు, కోళ్లు, పందుల పెంపకం, పశుగ్రాసం, దాణా తయారీలో శాస్త్రీయ యాజమాన్య పద్ధతులు పాటించి అసంఘటితంగా ఉన్న పశు సంవర్ధక రంగాన్ని వ్యవస్థీకృత రంగంలోకి తీసుకొచ్చి పాలు, గుడ్లు, మాంసం ఉత్పత్తిని పెంచి వాటికి సరైన మార్కెటింగ్ సౌకర్యాలు గ్రామస్థాయిలో నిరుద్యోగులు, రైతులకు ఉపాధి అవకాశాలు మెరుగుపరచడం ద్వారా గ్రామీణాభివృద్ధికి దోహదం చేస్తున్నట్లు ఆమె తెలిపారు. గొర్రెలు, మేకలు, ఫారం యూనిట్ 100 నుండి 500 వరకు సబ్సిడీ గరిష్టంగా రూ.10 లక్షల నుండి రూ.50 లక్షల వరకు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ పథకాన్ని వినియోగించుకోవడానికి అవసరమైన సమాచారాన్ని అవగాహనా సదస్సు ద్వారా తెలియజేస్తున్నట్లు ఆమె చెప్పారు. వీటిని అందరూ ఉపయోగించుకోవాలని జెసి కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర షీప్ ఫెడరల్ ఛైర్మన్ ప్రకాష్‌యాదవ్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పశు సంవర్ధక శాఖ ద్వారా జాతీయ లైవ్‌స్టాక్ మిషన్ పథకాన్ని 2021-26 సంవత్సరం వరకు వర్తింపజేస్తూ అమలు చేస్తున్నాయన్నారు. ఫిజికల్‌గా యూనిట్ కలిగి ఉన్న వారికి మాత్రమే పథకం వర్తిస్తుందని తెలిపారు. యూనిట్ తప్పక పెట్టాలని లేకపోతే 50 శాతం సబ్సిడీ రాదని స్పష్టం చేశారు. ఈ పథకానికి బ్యాంకులు కూడా ముందుకొచ్చి రుణాలు అందజేయాలని కోరారు. డాక్టర్ కె.చంద్రశేఖర్ మాట్లాడుతూ 65 సంవత్సరాల్లోపు అందరూ ఈ పథకానికి అర్హులేనన్నారు. తొలుత జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం జాతీయ లైవ్ స్టాక్ మిషన్ పథకం కింద లోన్లు మంజూరు చేసిన బ్యాంకు అధికారులకు మెమెంటోను జాయింట్ కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ వెజ్జు వెంకటేశ్వరరావు, ఏలూరు జిల్లా షీప్ ఫెడరేషన్ ఛైర్మన్ ఆకుల కృష్ణారావు, ఏలూరు డిడి టి.గోవిందరాజులు, ఎల్‌డిఎం నీలాద్రి, ఎడిఐఎస్‌డిటి బిఎన్‌వి.లక్ష్మీనారాయణ, వ్యవసాయాభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించమంటే అరెస్టులా

అంగన్‌వాడీల అరెస్టులపై నిరసనలు

ఏలూరులో నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీ, కార్మిక సంఘాల నేతలు

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

అంగన్‌వాడీలపై రాష్ట్ర ప్రభుత్వ ధమనకాండను నిరసిస్తూ మంగళవారం ఏలూరు తహశీల్దార్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీలు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఏలూరు అర్బన్ ప్రాజెక్టుకు చెందిన వందలాది అంగన్‌వాడీలు స్థానిక కోటదిబ్బ ఎంఆర్‌ఒ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు రజిని, భవానీలు మాట్లాడుతూ తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని సోమవారం విజయవాడలో నిర్వహించిన మహా ధర్నాలో కదంతొక్కిన అంగన్‌వాడీలను జగన్ ప్రభుత్వం ఉక్కుపాదం మోపి, నిర్బంధం ప్రయోగించటాన్ని నిరసిస్తూ నిరసనలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమానికి ఎఐటియుసి నాయకులు పి.కన్నబాబు, ఐఎఫ్‌టియు నాయకులు బి.వెంకట్రావు, సిఐటియు నాయకులు ఆర్.లింగరాజు, బి.సోమయ్య, డిఎన్‌విడి ప్రసాద్, జె.గోపి, ఎ.జానుబాబు పాల్గొని తమ సంఘీభావం తెలిపారు. అనంతరం ఏలూరు డిప్యూటీ తహశీల్దార్ గాయత్రి దేవికి సమస్యలతో కూడిన వినతిని సమర్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు వెంకటలక్ష్మి, షమీమా, కనకదుర్గ, నవతి, రోజా, ఆంథోనీ, సుకన్య, విజయలక్ష్మి, లత, మహేశ్వరి, వరలక్ష్మి పాల్గొన్నారు.

మంగళవారం ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో ఏలూరు మార్కెట్ యార్డు సమీపంలో ధర్నా నిర్వహించారు. ప్రభుత్వ నిరంధాన్ని ఖండించాలని, కనీస వేతనాలు ఇవ్వాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి యు.వెంకటేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి బద్దా వెంకట్రావులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు నగర ప్రధాన కార్యదర్శి ఎర్రా శ్రీనివాసరావు, నగర నాయకులు మంగరాజు రాము, పల్లి గంగరాజు, పండు, సింహాచలం, కొండమ్మ, గంగ, సరోజిని పాల్గొన్నారు.

టి.నరసాపురం : సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం ధర్నా నిర్వహించారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిని డిప్యూటీ తహశీల్దార్ ఉదయ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి తుమ్మల సత్యనారాయణ మాట్లాడుతూ కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎన్.మార్త, ఎం.సత్యవతి, తదితరులు ఉన్నారు.

చాట్రాయి : అంగన్‌వాడీలను అరెస్టు చేసి నిర్బందించినందుకు మంగళవారం తహశీల్దార్ సిహెచ్.విశ్వనాధరావుకు వినతిని సమర్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు టి.విజయ, జ్యోతి రాణి, శ్రీదేవి, స్వరూప రాణి, కళ్యాణి, జమలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

భీమడోలు : అంగన్‌వాడీ వర్కర్స్‌పై పోలీసుల నిర్బంధాన్ని నిరసిస్తూ అంగన్‌వాడీలు తహశీల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం ధర్నా నిర్వహించారు. సిఐటియు, అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త నిరసన కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఐసిడిఎస్ భీమడోలు ప్రాజెక్ట్ యూనియన్ నాయకులు బి.రాజామణి తెలిపారు. ధర్నా అనంతరం సమస్యల పరిష్కారం కోరుతూ తహశీల్దార్ ఎం.ఇందిరాగాంధీకి వినతిని సమర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు పరిధిలోని సుమారు 60 మంది అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు పాల్గొన్నారు.

కొయ్యలగూడెం : ఎంఆర్‌ఒ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఎంఆర్‌ఒ కార్యాలయంలో డిటికి వినతిని సమర్పించారు. సిఐటియు నాయకులు శుక్లబోయిన రాంబాబు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చెయ్యాలన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి డిఎన్‌విడి ప్రసాద్‌ను విడుదల చెయ్యాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జె.నాగవేణి, ఎస్.శ్రీదేవి, ఎస్‌కె.నూర్జహాన్, శివరత్న కుమారి, ఎం.శాంతా, కె.శ్యామల, ఎం.కోసేశ్వరి, మైత్రి, జ్యోతి పాల్గొన్నారు.

చింతలపూడి : అంగన్‌వాడీలకు సిఎం ఇచ్చిన హామీలను అమలు చేయమని అడిగినందుకు అంగన్‌వాడీలపై నిర్బంధకాండ ప్రభుత్వం సాగిస్తుందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్‌వియస్ నారాయణ తెలిపారు. అంగన్‌వాడీల అరెస్టులకు నిరసనగా తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి, తహశీల్దార్ కృష్ణజ్యోతికి మెమోరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎస్.సూర్యకుమార్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు డి.సత్యనారాయణ, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు ఎన్.సరోజిని, జి.సరళ, పద్మ, అరుణ, కవిత, హేమలత, చెన్నకేశవరి పాల్గొన్నారు.

జీలుగుమిల్లి : తహశీల్దార్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీ కార్యకర్తలు యూనియన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం సీనియర్ అసిస్టెంట్ రమణకు వినతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో టీచర్లు అరుణ, వరలక్ష్మి, సరళ కుమారి, ఆయాలు పాల్గొన్నారు.

బుట్టాయగూడెం : అంగన్‌వాడీలపై నిర్బందాన్ని నిరసిస్తూ మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా తహశీల్దార్ కార్యాలయాల వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మొడియం నాగమణి మాట్లాడుతూ అంగన్‌వాడీల న్యాయమైన సమస్యలు పరిష్కరించమని అడిగితే అరెస్టులా అని ప్రశ్నించారు. అనంతరం తహశీల్దార్‌కు వినతిని అందజేశారు. ఈ కార్యక్రమానికి సిపిఎం మండల కార్యదర్శి తెల్లం రామకృష్ణ, గిరిజన సంఘం మండల కార్యదర్శి పోలోజు నాగేశ్వరరావు సంఘీభావం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పుష్ప, రామలక్ష్మి, నూర్జహాన్, కన్నమ్మ, భూదేవి, రామయ్యమ్మ పాల్గొన్నారు.

ముసునూరు : అంగన్‌వాడీల అరెస్టులను సిఐటియు నాయకులు పి.రాజకుమారి ఖండించారు. మంగళవారం తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి, తహశీల్దార్ దాసరి సుదకు వినతిని సమర్పించారు. ఈ కార్యక్రమంలో మేరీ సులోచన, లక్ష్మీ, రత్న, వెంకటేశ్వరమ్మ పాల్గొన్నారు.

పోలవరం : తమ సమస్యలు పరిష్కరించాలని అంగన్‌వాడీలు డిప్యూటీ తహశీల్దార్ ప్రసాద్ రావుకు వినతిని సమర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ కార్యదర్శి పిఎల్ ఎస్ కుమారి, సత్యవేణి, పద్మావతి, రామలక్ష్మి పాల్గొన్నారు

నూజివీడు రూరల్ : అంగన్‌వాడీల అక్రమ అరెస్టుకు నిరసనగా సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు కార్యదర్శి జి.రాజు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఆదిలక్ష్మి, మనీ సరోజిని, రజిని జ్యోతి, కిరణ్మయి పాల్గొన్నారు.

ద్వారకా తిరుమల : ఎంఆర్‌ఒ ఆఫీస్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం తహశీల్దార్‌కి వినతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్స్ పాల్గొన్నారు.

ఉంగుటూరు : అంగన్‌వాడీలు మంగళవారం తహశీల్దారు కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేసి, తహశీల్దార్‌కు వినతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కొర్ని అప్పారావు, సీరా అప్పారావు, యూనియన్ నాయకులు సుజాత, శాంతకుమారి పాల్గొన్నారు.

ఆగిరిపల్లి : ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన కార్యక్రమం నిర్వహించి, అనంతరం తహశీల్దార్ ఎం.ఉదయ్ భాస్కర రావుకు వినతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ కార్యకర్తలు అన్నమ్మ, రాణి, రాజకుమారి, బుజ్జి, విజయలక్ష్మీ, ప్రజాసంఘాల నాయకులు చాకిరి శివనాగరాజు, సత్తు కోటేశ్వరరావు, షేక్ జహాంగీర్ బాషాలు పాల్గొన్నారు.

కలిదిండి : అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ ధర్నా చేపట్టారు. అనంతరం తహశీల్దార్ వంశీకి వినతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జక్కంశెట్టి మేనకా లక్ష్మి, రమాదేవి, బి.పుష్ప, టి.మావుళ్ళమ్మ, సూర్య కుమారి పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెం : అంగన్‌వాడీ వర్కర్లపై అక్రమ కేసులు ఎత్తివేయాలని సిఐటియు పట్టణ కార్యదర్శి షేక్ సుభాషిని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు అధ్యక్షురాలు జి.విమల, మండల అధ్యక్షురాలు లక్ష్మీదేవి, శిరోమణి, విజయ కుమారి, సుబ్బలక్ష్మి, వరలక్ష్మి పాల్గొన్నారు.

మున్సిపల్ స్వీపర్ల వేతన బకాయిలు విడుదల చేయాలి

3 నుంచి రిలే దీక్షలు

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

మున్సిపల్ స్కూలు స్వీపర్ల 5 నెలల బకాయి జీతాలు ఇవ్వాలని కోరుతూ అక్టోబర్ 3 వ తేదీ నుంచి జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం(డిఇఒ ఆఫీస్) వద్ద నిరవధిక రిలే దీక్షలు చేపట్టాలని సమావేశం నిర్ణయించిందని మున్సిపల్ స్కూల్ స్లీపర్ల యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు బి.సోమయ్య తెలిపారు. సమావేశ నిర్ణయాలను మంగళవారం స్థానిక సిఐటియు కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో యూనియన్ నాయకులు వివరించారు. ఈ సందర్భంగా సోమయ్య మాట్లాడుతూ మున్సిపాలిటీల్లోని పాఠశాలల్లో గత 36 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న స్కూల్ స్వీపర్లను రాష్ట్ర ప్రభుత్వం 2022 జూన్ నెలలో 84వ జిఒ పేరుతో మున్సిపాలిటీల నుంచి విద్యాశాఖకు బదిలీ చేశారన్నారు. కానీ విద్యాశాఖ అధికారులు మున్సిపల్ స్కూల్ స్వీపర్లకు ఇవ్వాల్సిన జీతాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. నెలకు రూ.4వేలు నామమాత్రపు వేతనాలపై పనిచేసే స్కూల్ స్వీపర్లకు గత 5 మాసాలుగా జీతాలు ఇవ్వకపోవడంతో వారు ఇబ్బందులు పడుతున్నారన్నారు. బకాయి జీతాల కోసం మున్సిపల్ అధికారులు, విద్యాశాఖ అధికారుల చుట్టూ తిరిగి తిరిగి అలసిపోయి గత్యంతర లేని పరిస్థితుల్లో ఈ నిరవధిక ఆందోళన చేపడుతున్నట్లు వారు తెలిపారు. స్కూల్స్ స్వీపర్ల యూనియన్ ఏలూరు నగర అధ్యక్ష, కార్యదర్శులు జె.స్వాతి, సిహెచ్.విజయలక్ష్మిలు మాట్లాడుతూ ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విధులు నిర్వహిస్తున్నా అధికారులు, ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. బకాయి జీతాలు వెంటనే ఇవ్వాలని, జీతాలు చెల్లింపు మున్సిపాలిటీల ద్వారా చెల్లిస్తారో, విద్యాశాఖ ద్వారా చెల్లిస్తారో తేల్చాలని వారు డిమాండ్ చేశారు. స్కూల్ స్వీపర్ల బకాయి జీతాల కోసం నిర్వహించే ఆందోళనకు కార్మిక, ఉద్యోగ, ప్రజా, ఉపాధ్యాయ సంఘాలు తమ మద్దతు తెలపాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో స్కూల్ స్వీపర్ల యూనియన్ నాయకులు కృష్ణవేణి, భాస్కర్, విజయలక్ష్మి, జయలక్ష్మి, దుర్గమ్మ, వెంకటరమణ, రాజ్యలక్ష్మి, ప్రమీల పాల్గొన్నారు.

త్వరలో రోడ్డు వేయిస్తాం : ఎంపిపి

ప్రజాశక్తి కథనానికి స్పందన

ప్రజాశక్తి - చింతలపూడి

ఇటీవలే ప్రజాశక్తిలో ప్రచురితమైన 'గుంతలు పూడ్చండి మహాప్రభో' అనే శీర్షికతో వచ్చిన వార్తకు చింతలపూడి ఎంపిపి రాంబాబు స్పందించారు. మంగళవారం రేచర్ల వద్ద పెద్ద పెద్ద గుంతలను పూడ్చారు. త్వరలోనే రోడ్డు వేయిస్తామని, టెండర్ ప్రక్రియ మొదలౌతుందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రయాణికులు, స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

రేచర్ల వద్ద పెద్ద పెద్ద గుంతలు పూడ్చివేత

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి : జడ్‌పిటిసి

చింతలపూడి : పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు నాణ్యమైన భోజనం అందించాలని చింతలపూడి జడ్‌పిటిసి మోలుగుమాటి నీరజాసుధాకర్ తెలిపారు. మండలంలోని ప్రగఢవరం పంచాయతీలో మహాత్మాగాంధీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సర్పంచి తుమ్మంద్రు భూపతి, ఎంఇఒ-2తో కలిసి జడ్‌పిటిసి నీరజాసుధాకర్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను మధ్యాహ్న భోజనంపై ఆరా తీశారు. అనంతరం విద్యాబోధన ఎలా ఉందో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రగఢవరం 3వ వార్డ్ మెంబర్ చెండి ప్రియ, ఎఎంసి ఛైర్మన్ రవి, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

చేపల చెరువులకు వేలంపాట

చింతలపూడి : యర్రంపల్లి పంచాయతీ పరిధిలోని మూడు చేపల చెరువులకు వేలంపాట నిర్వహించినట్టు యర్రంపల్లి సర్పంచ్ కె.అగ్నేసు తెలిపారు. మండలంలోని యర్రంపల్లి గ్రామంలోని సచివాలయం వద్ద ఇఒఆర్‌డి విక్టర్ ప్రసాద్ ఆధ్వర్యంలో మూడు చెరువులకు బహిరంగ వేలంపాట నిర్వహించారు. ఊర చెరువు రూ.3,78,000, రామన్న చెరువు రూ.1,55,000, గొనుకలుం చెరువు 77,000 వేలంపాట పాడినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచి జంగా చెన్నకేశవరెడ్డి, సెక్రటరి కె.రాజు కుమార్, లాల్ తదితరులు పాల్గొన్నారు.

వాలంటీర్ పోస్టుల భర్తీకి దరఖాస్తుల స్వీకరణ

భీమడోలు: వివిధ గ్రామ సచివాలయాల్లో ఖాళీగా ఉన్న వాలంటీర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఎంపిడిఒ సిహెచ్.పద్మావతి దేవి తెలిపారు. దీనిలో భాగంగా అంబరుపేట సచివాలయంలో ఖాళీగా ఉన్న రెండు పోస్టుల్లో ఒకదాని బిసి(ఎ)జనరల్‌కు, మరొక దానిని బిసి(బి)జనరల్‌కు కేటాయించామన్నారు. పోలసానిపల్లిలో ఖాళీగా ఉన్న పోస్టును జనరల్‌కి, సూరప్పగూడెంలో ఖాళీగా ఉన్న పోస్టును బిసి(ఎ) జనరల్‌కు కేటాయించామన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తులను ఈనెల 30వ తేదీ లోగా యూజర్ విధానంలో నిబంధనల మేరకు సమర్పించాల్సి ఉంటుందన్నారు. అక్టోబర్ 4వ తేదీన దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ తెలిపారు.

ఏనుగుల వారి వీధిలో అన్నదానం

పోలవరం: మండలంలోని ఏనుగుల వారి వీధిలో మంగళవారం ఏనుగుల వారి యూత్ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా వినాయకచవితి వేడుకలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ సంవత్సరం సుమారు రెండు వేల మంది అన్నప్రసాదం స్వీకరించారని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు,

అటానమస్ పరీక్షా ఫలితాలు విడుదల

ఏలూరు అర్బన్: సర్ సిఆర్ రెడ్డి అటానమస్ కళాశాలలో 2022-23 సంవత్సరానికి సంబంధించి డిగ్రీ ఫస్ట్ ఇయర్ (రెండవ సెమిస్టర్), సెకండ్ ఇయర్(నాల్గవ సెమిస్టర్) పరీక్ష ఫలితాలు మంగళవారం సిఆర్ అటానమస్ కళాశాల కరస్పాండెంట్ డా.కె.ఎస్.విష్ణుమోహన్ విడుదల చేశారు. విద్యార్థులు తమ పరీక్ష ఫలితాలను కళాశాల వెబ్‌సైట్ నుంచి తెలుసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ డా.కె.వి.రామరాజు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కరస్పాండెంట్ డా.కె.వి.విష్ణుమోహన్ అభినందించారు. డిగ్రీ ఫైనల్ ఇయర్ విద్యార్థులకు ఇన్స్టంట్, అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు అక్టోబర్ 11వ తేదీ నుంచి ప్రారంభమవుతాయని, ఈ పరీక్షలకు హాజరగుటకు అక్టోబర్ 4వ తేదీ నుంచి ఆన్‌లైన్ ఫీజు చెల్లించి, అప్లికేషన్, ఫీజు రసీదును పరీక్షా విభాగంలో అందజేయవలెనని కంట్రోలర్ ఎగ్జామినేషన్స్ కె.విశ్వేశ్వరరావు తెలియజేశారు.

ఆరోగ్య సురక్షా సర్వే పర్యవేక్షణ

ఉంగుటూరు: జగనన్న ఆరోగ్య సురక్షా సర్వే హేతుబద్ధంగా నిర్వహించాలని ఇన్‌ఛార్జి ఎంపిడిఒ యు.ఆంజనేయులు తెలిపారు. మంగళవారం ఆయన చేబ్రోలు, ఎ.గోకవరం తదితర గ్రామాల్లో సర్వే కార్యక్రమాన్ని దగ్గరుండి పర్యవేక్షించారు. చేబ్రోలు పిహెచ్‌సి వైద్యులు సుబ్బరాజువర్మ, శ్రావణరెడ్డి సర్వేలో పాల్గొన్నారు.

'అవసరాల విద్యార్థుల విజయం గర్వకారణం'

ముసునూరు: అవసరాల గల విద్యార్థులు క్రీడా పోటీల్లో పాల్గొని విజయం సాధించడం మండలానికే గర్వకారణమని మండల విద్యాశాఖాధికారి బి.వి.సుబ్బారావు తెలిపారు. జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ సమన్వయకర్త బొర్రా భాస్కరరావు ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు స్టేడియంలో క్రీడా పోటీలు నిర్వహించారు. భవిత సెంటర్ విద్యార్థులైన జె.మధులత బెన్‌బాల్‌లో 75 మీటర్లు, రన్నింగ్‌లో, షాట్‌పుట్‌లో ప్రథమ స్థానం, జె.రాఘవ బెన్‌బాల్‌లో ప్రథమ స్థానం, రన్నింగ్‌లో మూడోవ స్థానం, ఇవాంజలి 50 మీటర్ల రన్నింగ్‌లో మొదటి స్థానం సాధించారన్నారు. ఈ పోటీలకు ట్రైనింగ్ ఇచ్చిన భవిత డి.ఎం.ఎ.లక్ష్మినారాయణ, జె.నాగమల్లేశ్వరి, ప్రశాంతి ఉపాధ్యాయులను ఘనంగా అభినందించారు.

స్వాతంత్ర్య సమరయోధులు చిరస్మరణీయులు

టి.నరసాపురం: స్వాతంత్ర సమరయోధులు చిరస్మరణీయులని బొర్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ ఆలీ అన్నారు. మన మట్టి - మన దేశం కార్యక్రమంలో భాగంగా మంగళవారం జాతీయ నాయకుల చిత్ర పటాలతో స్వాతంత్ర సమరం నాటి నినాదాలు చేస్తూ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలీ మాట్లాడుతూ విద్యార్థులు స్వాతంత్ర సమరయోధుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. స్వాతంత్ర సమరంలో ప్రాణాలు అర్పించిన మహనీయులను స్మరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రుల కమిటీ ఛైర్మన్ పరసా శ్రీను, ఉపాధ్యాయులు కొప్పుల నాగేశ్వరరావు, ఆంజనేయులు, సుష్మ, దీపిక, పి.మధు పాల్గొన్నారు.

డ్రాయింగ్ పోటీల్లో జెడ్‌పిహెచ్ విద్యార్థుల ప్రతిభ

గెలుపొందిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

ఏలూరు: శ్రీనివాస ఆర్ట్స్ ఇన్స్టిట్యూట్ హైదరాబాద్ వారు నిర్వహించిన 'జయహో గణాధిపా' ఇంటర్ నేషనల్ డ్రాయింగ్ కాంపిటీషన్‌లో జెడ్‌పిహెచ్ స్కూల్ శనివారపు పేట విద్యార్థులు మెరిట్ లిస్ట్ సాధించారని హెచ్‌ఎం జి.ప్రకాశరావు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంఇఒ రంగయ్య చేతుల మీదుగా విద్యార్థులు కె.గాయత్రి 6వతరగతి, యత్రికమీ 7వ తరగతి, ఎ.ప్రత్యూష 7వ తరగతి, ఎస్.రుద్రసాయి నాయుడు 7వ తరగతి, ఎ.నాగరాజు 8వ తరగతి, కె.ప్రేమ్ కుమార్ 8వ తరగతి బహుమతులు అందకున్నారు. పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులకు చక్కని తర్ఫీదు ఇచ్చిన డ్రాయింగ్ ఉపాధ్యాయుడు ఎండి.ఇర్షాద్ అహ్మద్‌ను అభినందించారు.

నేరాలు – ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో మహిళ దుర్మరణం

కొయ్యలగూడెం: మండలంలోని బయ్యన్నగూడెం వంతెన సమీపంలో మంగళవారం రోడ్ ప్రమాదం చోటుచేసుకుంది. ఆగి ఉన్న లారీని కారు ఢీ కొట్టడంతో ఒక మహిళ అక్కడిక్కడే మృతి చెందింది. ఒక వ్యక్తికి గాయాలు అయ్యాయి. ప్రమాదంలో మృతి చెందిన మహిళ, గాయపడిన వ్యక్తి వివరాలు తెలుసుకోవాల్సి వుంది. గాయపడిన వ్యక్తిని చికిత్స నిమిత్తం ఏరియా ఆస్పత్రికి జంగారెడ్డిగూడెం తరలించారు.

పలు ఆలయాల్లో చోరీ

టి.నరసాపురం: మండలంలోని బొర్రంపాలెంలో గ్రామ దేవతలైన గంగానమ్మ, ముత్యాలమ్మ, మహాలక్ష్మమ్మ ఆలయాల్లో మంగళవారం గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి తెగబడ్డారు. మూడు ఆలయాల్లో 12 గ్రాములు గల 3 జతల బంగారు మంగళ సూత్రాలు, రూ.2 వేల నగదు చోరీ చేసినట్టు స్థానికులు గుర్తించారు. ఆభరణాల అపహరణపై ఆలయ నిర్వాహకుడు పొట్టేళ్ల మల్లిబాబు ఫిర్యాదు మేరకు ఎస్ఐ సురేంద్ర కుమార్ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

వృద్ధురాలు అనుమానాస్పద మృతి

ఏలూరు స్పోర్ట్స్: ఓ వృద్ధురాలు ఒంటరిగా ఉంటూ అనుమానాస్పద స్థితిలో మృతిచెంది పడి ఉండగా మృతదేహం వాసన వస్తూ ఉండడంతో చుట్టుపక్కల వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. రెండో పట్టణ పోలీసులు మంగళవారం సాయంత్రం మృతదేహాన్ని వెలికి తీసి కేసు నమోదు చేశారు. ఈ సమాచారం అందుకున్న ఏలూరు డిఎస్‌పి శ్రీనివాసులు, త్రి టౌన్ సిఐ శివాజీ, టూ టౌన్ ఎస్-ఎస్ఐలు సాధిక్ శుభ శేఖర్, వారి సిబ్బందితో సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఏలూరు ప్రభుత్వాసుపత్రికి మృతదేహాన్ని తరలించి, బుధవారం వైద్యులచే పోస్టుమార్టు జరిపించడానికి పోలీసు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ప్రస్తుతం అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టారు.

పేకాట స్థావరంపై దాడి

రూ.7,500 నగదు స్వాధీనం

చింతలపూడి: పేకాట స్థావరంపై దాడి చేసినట్లు ధర్మాజిగూడెం ఎస్ఐ చెన్నారావు తెలిపారు. లింగపాలెం మండలం ములగలంపాడు గ్రామంలో పేకాట స్థావరంపై దాడి చేసి తొమ్మిది మంది పేకాట రాయుళ్లను అరెస్టు చేసి వారి నుంచి రూ.7,200 నగదు, 6 ద్విచక్ర వాహనాలు, 7 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

ప్రజాశక్తి ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

'పరిసరాల బాధ్యత అందరిదీ'

ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో స్వచ్ఛత కార్యక్రమం

ఏలూరు అర్బన్ ప్రభుత్వాసుపత్రి ప్రాంగణంలో పరిసరాలు శుభ్రం చేస్తున్న విద్యార్థులు

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

చాలామంది ప్రజలు అనేక రకాల వ్యాధుల బారిన పడుతున్నారంటే దానికి కారణం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోకపోవడమేనని, కాబట్టి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని జిల్లా రెడ్‌క్రాస్ కార్యదర్శి బి.బెన్నీ తెలిపారు. స్వచ్ఛత సేవా పక్షోత్సవాలలో భాగంగా 19 ఆంధ్రా బెటాలియన్ ఎన్‌సిసి, రెడ్‌క్రాస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో ఏలూరు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ప్రాంగణంలో స్వచ్ఛత కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కెపిడిటి హైస్కూల్, సర్ సిఆర్ఆర్ పబ్లిక్ స్కూల్, శ్రీవెంకటేశ్వర జూనియర్, డిగ్రీ కళాశాల ఎన్‌సిసి విద్యార్థులు, రెడ్‌క్రాస్ నర్సింగ్ విద్యార్థినిలు ఆసుపత్రి పరిసరాలను శుభ్రపరిచారు. ఎన్‌సిసి ఆఫీసర్లు కె.శివశంకర్, అనంత రాజ్యలక్ష్మి మాట్లాడుతూ 19 ఆంధ్ర బెటాలియన్ సూచనలతో, రెడ్‌క్రాస్ సొసైటీ సహకారంతో ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో స్వచ్ఛత కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్‌సి రాము సూర్యారావు, డాక్టర్ ఆర్ఎస్ఆర్ కె.వరప్రసాదరావు, రేవూరి శివ ప్రసాద్, ఎన్‌సిసి ఆఫీసర్లు ఎస్.రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఏలూరు టౌన్: 'స్వచ్ఛత హే సేవ' కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఏలూరు నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో సోమవారం ఇండియన్ స్వచ్ఛత లీగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజలకు స్వచ్ఛతపై అవగాహనా కల్పిస్తూ స్వచ్ఛత ప్రతిజ్ఞ, పారిశుధ్యం కార్యాక్రమం ఏలూరు నగర పాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ ఎస్.వెంకట కృష్ణ, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ మాలతి, డిఇ, ఎఇ, శానిటరీ ఇన్‌స్పెక్టర్‌లు, వార్డ్ పర్యావరణ కార్యదర్శులు, యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్మికవర్గంపై నిర్బంధాలు తగవు : సిపిఎం

ప్రజాశక్తి - నిడమర్రు

కార్మికవర్గంపై రాష్ట్ర ప్రభుత్వం ఎమర్జెన్సీని మరిపించే పద్ధతుల్లో బ్రిటీస్ చట్టాలను, పోలీసులను ఉపయోగిస్తూ కార్మికులు హక్కులు, చట్టాలపై తీవ్ర నిర్భంధాలు ఉపయోగిస్తుందని సిపిఎం మండల కార్యదర్శి నారపల్లి రమణారావు తెలిపారు. నిడమర్రు ప్రజాసంఘాల కార్యాలయంలో సిపిఎం, సిఐటియు ముఖ్యుల సమావేశం కోన శ్రీనివాసరావు అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో రమణారావు మాట్లాడుతూ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను మానుకోవాలని లేనిపక్షంలో కార్మికులకు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. అక్రమ అరెస్టులను ఖండించారు. అనంతరం నిడమర్రు తహశీల్దార్ సాయి రాజ్‌కి వినతిని అందించారు. ఈ కార్యక్రమంలో గవర సత్యనారాయణ, వెలగలేటి మోహనం, లావేటి సోంబాబు, కానూరు రాజా, జి.ఏసు, తదితరులు పాల్గొన్నారు.

సర్వతో ముఖాభివృద్ధికి కృషి

భీమడోలు: విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలని విద్యాశాఖ టిఎఆర్ఎల్ విభాగం జిల్లా సమన్వయకర్త సిహెచ్ రాజు కోరారు. స్థానిక హై స్కూల్ వేదికగా పాఠశాలల సముదాయాల సమావేశం మంగళవారం సముదాయాల ఛైర్మన్ పి.భువనేశ్వర్ రావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా సమన్వయకర్త పాల్గొన్నారు. పోలసానిపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.బాల భాస్కర్ ప్రస్తుతం నిర్వహిస్తున్న సమావేశంలో టిఎఆర్ఎల్, ఆనంద వేదిక కార్యక్రమాల గురించి అంశాల వారీగా వివరించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఉపాధ్యాయులు వీటిని తాము చేస్తున్న విద్యా బోధనకు అన్వయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పిలు రాధాకృష్ణ, సత్యప్రసాద్, రమణలతో పాటు కార్యక్రమ నిర్వాహకులుగా వ్యవహరించిన మండే సుధాకర్ పాల్గొన్నారు.

ఆల్ రౌండర్స్‌గా కెపిఎస్ విద్యార్థులు

కలిదిండి : గుడివాడలో ఈనెల 11వ తేదీ నుంచి 24 వరకు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన, క్విజ్, క్లాసికల్ డ్యాన్స్, ఫాన్సీ డ్రెస్, పెయింటింగ్, స్పెల్ బీ, మ్యూజికల్ ఛైర్ పోటీలలో స్థానిక కలిదిండి పబ్లిక్ స్కూల్ విద్యార్థులు 16కు పైగా ప్రథమ, ద్వితీయ స్థానాలతో పాటు ప్రత్యేక బహుమతులు సాధించినట్లు సంస్థ అధినేతలు సానా వెంకట రామారావు, మీనా సరస్వతి తెలిపారు. గుడివాడలో కార్పొరేట్ సంస్థలకు దీటుగా ఆల్ రౌండర్స్‌గా నిలిచిన విద్యార్థులను, సహకరించిన ఉపాధ్యాయ సిబ్బందికి అభినందనలు తెలియజేశారు. వివిధ పోటీలలో విద్యార్థులు బహుమతులు సాధించడం పట్ల తల్లిదండ్రులు, తోటి విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

'రక్షణ కల్పించండి'

ముదినేపల్లి : నాభర్తపై అక్రమ కేసులు పెట్టి, నాభర్తను చంపుతానని బెదిరిస్తున్న వ్యక్తులపై తగిన చర్యలు తీసుకొని తన కుటుంబానికి రక్షణ కల్పించాలంటూ ముదినేపల్లి అంబేద్కర్ నగర్‌కు చెందిన శేవా మరియమ్మ మంగళవారం రాష్ట్ర ఎస్‌సి కమీషన్ ఛైర్మన్ ఎం.విక్టర్‌ప్రసాద్‌ను కోరింది. విజయవాడలోని విక్టర్ ప్రసాద్ ఛాంబర్‌లో కలిసి వినతిని అందజేశారు. దీనిపై స్పందించిన విక్టర్‌ప్రసాద్ ఈ విషయాన్ని పైఅధికారులు తెలిపి తగిన న్యాయం చేస్తానని తెలిపారు.

పువ్వుల ఆనంద్‌కు జాషువా పురస్కారం

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

ఆదికవి నన్నయ యూనివర్సిటీ పిఆర్‌ఒగా సేవలందిస్తున్న పువ్వుల ఆనంద్‌కు గుఱ్ఱం జాషువా 128వ జయంతిని పురస్కరించుకొని గుఱ్ఱం జాషువా సాహితీ పురస్కారాన్ని ఫిలాంత్రోఫిక్ సొసైటీ ఆఫ్ ఇండియా ప్రకటించింది. సొసైటీ వ్యవస్థాపకులు అద్దంకి రాజాయోనా మంగళవారం దీనికి సంబంధించిన వివరాలు పత్రికలకు తెలియజేశారు. ఈనెల 28వ తేదీన ఏలూరులో జరిగే జాషువా జయంతి కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాహిత్య అకాడమీ ఛైర్‌పర్సన్ పిల్లంగోళ్ల శ్రీలక్ష్మి చేతుల మీదగా పురస్కారాన్ని అందిస్తున్నామని తెలిపారు. తెలుగు సాహిత్య అభిలాషతో జర్నలిస్టుగా, సాహిత్య కార్యక్రమాలకు సాంకేతికతను జోడించి సమాజానికి అ ందిస్తున్నారన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ సమాచారాన్ని వార్తా పత్రికలతో పాటు, నన్నయ న్యూస్ టివి వంటి వినూత్న సోషల్ మీడియా సాధనాల ద్వారా ప్రజలకు అందిస్తున్నారని తెలిపారు. ఆనంద్ ఆయా సాహిత్య కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడంతో పాటు పర్యావరణం, ప్రజారోగ్యం, యోగా, సమాజంలో మీడియా పాత్ర వంటి ఆన్‌లైన్ జాతీయ సదస్సులను ని ర్వహించారన్నారు. గతంలో చేసిన సాహిత్య సామాజిక కార్యక్రమాలు గుర్తించి ఆయనకు పురస్కారానికి ఎంపిక చేసామని తెలియజేశారు.

ప్రతి రైతుకూ రూ.2 లక్షలు రుణమాఫీ చేయాలి

ప్రజాశక్తి - దెందులూరు

వ్యవసాయం నష్టాలతో అప్పుల ఊబిలో కూరుకుపోయిన ప్రతి రైతు కుటుంబానికి రూ.2 లక్షలు రుణమాఫీ చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ కోరారు. ప్రతి రైతుకు రూ.2 లక్షలు రుణమాఫీ చేయాలని, కౌలు రైతులందరికీ రైతు భరోసా, పెట్టుబడి సాయం అందించాలని, పంటల బీమా ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించ వద్దంటూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో దెందులూరు తహశీల్దార్ కార్యాలయం ముందు మంగళవారం ధర్నా నిర్వహించారు. రైతాంగ సమస్యలు పరిష్కరించాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9 సంవత్సరాల కాలంలో కార్పొరేట్ కంపెనీలకు రూ.12లక్షల కోట్లు రుణమాఫీ చేసిందని, అన్నదాతలకు పైసా రుణం కూడా మాఫీ చేయలేదని విమర్శించారు. అనంతరం తహశీల్దార్‌కు వినతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు గండి రాజా, మండల కార్యదర్శి సున్నా వెంకట్రావు, నాయకులు గంగుల రాజు, యాతం విష్ణుమూర్తి, కొమ్మిరెడ్డి దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

ప్రతిభా పురస్కారాన్ని అందుకున్న డాక్టర్ వనజా ఉదయ్

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

హిందూ యువజన సంఘం, కెవిఎస్ ట్రస్టు, ఏలూరు వారి సంయుక్త ఆధ్వర్యంలో 'కళారత్న' కెవి.సత్యనారాయణ జన్మదినోత్సవము సందర్భంగా మంగళవారం, ఏలూరు వైఎంహెచ్ఎ హాలులో కెవి.సత్యనారాయణ ప్రతిభా పురస్కార ప్రధానోత్సవ కార్యక్రమము అత్యంత వైభవంగా నిర్వహించారు. 2023 సంవత్సరానికి గాను కెవి.సత్యనారాయణ ప్రతిభా పురస్కారాన్ని నాట్యరంగంలో విశిష్ట ప్రతిభ కలిగిన నాట్య గురువు శ్రీపొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం, హైదరాబాద్ కూచిపూడి నాట్య విభాగాధిపతి 'కళారత్న' డాక్టర్ వనజా ఉదయ్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో మేనేజ్‌మెంట్ కమిటీ అధ్యక్షులు యర్రా సోమలింగేశ్వరరావు, స హాయ కోటేశ్వరరావు, సిహెచ్.సాయి వి.సుబ్రహ్మణేశ్వరరావు పాల్గొన్నారు.

100 కేజీల లడ్డూను దక్కించుకున్న వసంత టీ స్టాల్

కలిదిండి : వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా వినాయక నిమజ్జనం అనంతరం గణేష్ కమిటీ నిర్వహించిన 100 కేజీల తాపేశ్వరం నేతి లడ్డూ వేలం పాటలో ప్రధాన సెంటర్‌లోని వసంత టీ స్టాల్ అధినేత పి.మనోహర్ రూ.75,500కు దక్కించుకునట్లు నిర్వాహకులు తెలిపారు. గత తొమ్మిది ఏళ్ళ నుండి తాపేశ్వరం లడ్డూను ప్రధాన సెంటర్‌లోని వసంత టీ స్టాల్ వారే దక్కించుకోవడం విశేషం.

స్వచ్ఛతహి సేవా పిఐపై వినూత్న ప్రదర్శన

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

స్థానిక జెడ్‌పి బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన విద్యార్థులు ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది. మంగళవారం స్వచ్ఛతహి సేవా అవగాహన కార్యక్రమం స్థానిక బాలికోన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.

CHANGE OF NAME

I, MUNGARA SUDHA BHARATHI D/o. Mungara Thimothi, Residing at H. No. 4-18, Paidichintapadu village, Eluru M.D, Eluru Dist. Have changed my name From **MUNGARA SUDHA BHARATI** (Old name) to **MUNGARA SUDHA BHARATHI** (New name) Henceforth Iam being called as **MUNGARA SUDHA BHARATHI** (New name) for all practical purposes.

కొనసాగిన టిడిపి నిరసనలు

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

టిడిపి అధినేత చంద్రబాబు తప్పు చేయలేదని గొంతెత్తి నినదిస్తూ ప్రజలు స్వచ్ఛందంగా ధర్మదీక్ష చేపట్టారని, జగన్ ఇప్పటికైనా కళ్లు తెరిచి తప్పొప్పుకోవాలని లేనిపక్షంలో ప్రజల కోపాగ్నికి వైసిపి కొట్టుకుపోవడం ఖాయమని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి బండేటి చంటి హెచ్చరించారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా ఒకపక్క ఏలూరులో టిడిపి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు కొనసాగుతుండగా, మరోవైపు ప్రజా చైతన్యం కోసం ఇన్‌ఛార్జి బండేటి చంటి వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తూ స్కిల్ కుట్రలో జగన్, వైసిపి పెద్దలు చేసిన మోసాలను ప్రజలకు వివరిస్తున్నారు. దీనిలో భాగంగా మంగళవారం ఉదయం స్థానిక తంగెళ్లమూడి ప్రాంతంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి అరాచక పాలనపై ప్రజానాడి తెలుసుకునేందుకు వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తున్నట్లు తెలిపారు. చంద్రబాబుకు అండగా నిలుద్దామని, జగన్ అన్యాయాన్ని ప్రశ్నిద్దామని ప్రజలు ఒక నిర్ణయానికి వచ్చారని స్పష్టంగా తెలుస్తోందన్నారు. రాష్ట్రం, ప్రజలు సుభిక్షంగా ఉండాలంటే టిడిపి అధినేత చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. రాష్ట్రంలో జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నించే వారిని అరెస్టు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందనే వాస్తవాన్ని ప్రజలు గుర్తించారన్నారు. సైకో పాలనకు చరమగీతం పాడే రోజులు దగ్గర పడ్డాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబును బేషరతుగా విడుదల చేయాలని టిడిపి ఎస్‌సిసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జాలా బాలాజీ డిమాండ్ చేశారు. చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా టిడిపి, ఎస్‌సి సెల్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా మంగళవారం ఏలూరు రెవెన్యూ డివిజన్ అధికారికి వినతిని అందజేశారు. అనంతరం బాలాజీ మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు ప్రజల మనిషని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 10 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన దార్శనికుడు అన్నారు. సిఎం తన తప్పు తెలుసుకొని అక్రమ కేసులు ఉపసంహరించి, చంద్రబాబును విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి దాసరి ఆంజనేయులు, నాయకులు లాలా లజపతిరాయ్, ఎల్.రవీంద్రబాబు, పూనూరు రాజేష్, చిట్లనాని, సీనియర్ నాయకులు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

చింతలపూడి : అక్రమ అరెస్టు కేసులో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు త్వరగా బయటకు రావాలని, ప్రజాస్వామ్యం గెలవాలని టిడిపి నియోజకవర్గ నాయకులు సోంగా రోషన్‌కూమర్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కార్యకర్తలందరూ ధైర్యంగా ఉండాలని పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటుందని, ప్రజల్లోకి బలంగా పార్టీ తీసుకువెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొమ్ము తిరుపతిరావు, బేతి మహాలక్ష్ముడు, రాచకొండ రాంబాబు, చక్రపు మారేశ్వరరావు శ్రీనివాసరెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు.

ముసునూరు : కాబోయే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని ఏలూరు మాజీ ఎంపీ మాగంటి బాబు ఆశాభావం వ్యక్తం చేశారు. మంగళవారం మండల కేంద్రమైన ముసునూరు మండపం సెంటర్ వద్ద 14వ రోజుకు చేరుకున్న టిడిపి రిలే నిరాహార దీక్ష శిబిరంలో ఆయన మాట్లాడారు. రిలే నిరాహార దీక్షలో గద్దె రఘుబాబు, ధర్మరాజు, సింహాద్రి, సత్యనారాయణ, మల్లిబాబు అధిక సంఖ్యలో కా ర్యకర్తలు పా ల్గొన్నారు.

MUNICIPAL CORPORATION, ELURU

e-PROCUREMENT TENDER NOTICE No: 222-224/General/2023-24, Dated. 26-9-2023

The Commissioner, Municipal Corporation, Eluru invites tenders from interested, eligible bidders for **"Balance incomplete work at Ward Sachivalayam, Providing CC Road and Providing Plantation in Municipal Corporation, Eluru"** Total No. of works is 3 with an amount of Rs. 26.79 Lakhs.

Tender schedules are available on e-procurement market place from 27-09-2023. Last date of receipt of tenders is 03-10-2023. Further details can be seen at e-procurement market place at **www.apeprocurement.gov.in** or contact Commissioner, Municipal Corporation, Eluru, Eluru District (Phone/ Fax: 08812-245990).

Sd/- **COMMISSIONER**
MUNICIPAL CORPORATION, ELURU

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, తణుకు, ప॥గో॥జిల్లా వారి కోర్టులో
ఓ.యస్. నెం. 433/2022

బిట్వీన్:
జక్కంపూడి వెంకటేశ్వరరావు -వాది
మరియు
కవురు సుధాకర్ -ప్రతివాది

వాది తరపున దాఖలు చేసిన ప్రకటన

ప్రతివాది: కవురు సుధాకర్, తండ్రి: లేటు సత్యనారాయణ, డోర్ నెం. 22-71, ప్రకాశం రోడ్, అంబేద్కర్ కాలనీ, వేల్పూరు - 534222, తణుకు మండలం, ప॥గో॥జిల్లా, తణుకు 4వ అదనపు జిల్లా జడ్జి కోర్టు.

పై నెంబరు దావా మీపై 2 ప్రాంశరీ నోట్ల ఆధారంగా మీ నుంచి **రూ. 3,35,260/-లు** వసూలు కావలెనని కోరుచూ దాఖలు చేయగా శ్రీ కోర్టు వారు మీకు దావా నందు సమన్లు ఆర్డరు వేయగా, మీరు కావాలని సమన్లు అందుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు పేపరు ప్రకటన ద్వారా దావా నందు సమన్లు జారీ చేయవలసినదిగా ఆర్డరు వేసినారు. కావున మీరు ది. **03-10-2023వ తేదీన ఉదయం 10.30 గం॥లకు** శ్రీ కోర్టు వారి ఎదుట హాజరు అవ్వక తప్పిపోయిన ఎడల సదరు దావా మీ పరోక్షము నందు తీర్మానం జరుగునని ఇందు మూలంగా తమకు తెలియజేయడమైనది.

శ్రీ గోటేటి భాస్కరమూర్తి
శ్రీ గోటేటి సత్య వెంకట వరప్రసాద్
తణుకు — అడ్వకేట్స్, తణుకు
ది.24-9-23 — సెల్: 9390018122

మహారాజశ్రీ తణుకు ప్రిన్సిపల్ జూనియరు సివిలు జడ్జి వారి కోర్టులో
O.S. No. 13/2020

Between:
Canara (e-Syndicate) Bank, Tanuku Branch. Rep. by its Manager -వాది
మరియు
1. Sirra Pradeep Kumar, S/o. Babji Rao, Door No. 28-12-18, Sattiraju gari Street, Tanuku, A.P.
2. Bathu Venkateswara Rao -ప్రతివాద్దు

వాదికి ప్రతివాద్దు నుండి వసూలు కావలసియున్న బాకీ మొత్తము రూ. 53,779-15 పైసలు, దర్మిలా వడ్డీ మరియు ఖర్చులు నిమిత్తము ప్రతివాద్దు పై దావా దాఖలు చేసియున్నారు. సదరు పై నెంబరు దావా నందు 1వ ప్రతివాది హాజరు నిమిత్తము ది. 16-10-2023న వాయిదా అయి ఉన్నది. 1వ ప్రతివాది **ది. 16-10-2023వ తేదీన పైన తెల్పిన మహారాజశ్రీ కోర్టు వారి ఎదుట ఉదయం గం॥ 10.30 ని॥ల** లగాయితు స్వయంగా గాని, అడ్వకేటు గారి ద్వారా గాని హాజరయి తమ యొక్క ఆక్షేపణలు దాఖలు చేసుకోవలెను. ఇందుకు తప్పే యెడల పై నెంబరు దావా 1వ ప్రతివాది యొక్క పరోక్షము నందు తీర్మానింపబడునని యిందు మూలముగా తెలియచేయడమైనది. యీ ప్రకటన ది. 14-09-2023వ తేదీ గల కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారము ప్రకటించడమైనది.

సి.యస్.వి.యస్.బుస్సీ
తణుకు — వాది తరపు న్యాయవాది, తణుకు
ది.25-9-2023 — సెల్: 9989567750

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, తణుకు, ప॥గో॥జిల్లా వారి కోర్టులో
ఓ.యస్. నెం. 16/2021

బిట్వీన్:
నల్లమిల్లి సూర్యనారాయణరెడ్డి -వాది
మరియు
గుడిమెట్ల గోపాలకృష్ణారెడ్డి, వగైరా -ప్రతివాది

వాది తరపున దాఖలు చేసిన ప్రకటన

1వ ప్రతివాది: గుడిమెట్ల గోపాలకృష్ణారెడ్డి, తండ్రి: గంగిరెడ్డి, డోర్ నెం. 3-107, శివాలయం వీధి, మల్లిపూడి - 534 124, పెనుమంట్ర మండలం, ప॥గో॥జిల్లా, తణుకు 4వ అదనపు జిల్లా జడ్జి కోర్టు.

పై నెంబరు దావా మీ వగైరాలపై ది. 3-1-2018వ తేదీ ప్రాంశరీ నోటు ఆధారంగా రూ. 9,22,897/-లు వసూలు కావలెనని కోరుచూ దాఖలు చేయగా శ్రీ కోర్టు వారు మీకు దావా నందు సమన్లు ఆర్డరు వేయగా, మీరు కావాలని సమన్లు అందుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు పేపరు ప్రకటన ద్వారా దావా నందు సమన్లు జారీ చేయవలసినదిగా ఆర్డరు వేసినారు. కావున మీరు **ది. 05-10-2023వ తేదీన ఉదయం 10.30 గం॥లకు** శ్రీ కోర్టు వారి ఎదుట హాజరు అవ్వక తప్పిపోయిన ఎడల సదరు దావా మీ పరోక్షము నందు తీర్మానం జరుగునని ఇందుమూలంగా తమకు తెలియజేయడమైనది.

శ్రీ గోటేటి భాస్కరమూర్తి
శ్రీ గోటేటి సత్య వెంకట వరప్రసాద్
తణుకు — అడ్వకేట్స్, తణుకు
ది.24-9-23 — సెల్: 9390018122

బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన పశ్చిమగోదావరి జిల్లా, అత్తిలి మండలం, వరిఘేడు గ్రామం, డోర్ నెం. 4-32రు కాపురస్తులు చిలకమర్తి రత్తయ్య గారి కుమారుడు చిలకమర్తి రామకృష్ణ గారు నాకు ఇచ్చిన బోగట్టా ప్రకారం సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా,

నా క్లయింటు శ్రీ చిలకమర్తి రామకృష్ణ, తండ్రి: (లేటు) రత్తయ్య గారికి వరిఘేడు గ్రామంలో బిల్డింగును డాక్యుమెంట్ నెం. 1803/2020 రు క్రియ దస్తావేజు రీత్యా పొందియుండెను. సదరు ఆస్తిని హామీగా పెట్టి తన గృహ అవసర రుణం కొకు వెరిటాస్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్, భీమవరం బ్రాంచి నందు రుణం తీసుకొనుచున్నాడు. సదరు ఆస్తికి సంబంధించి లింకు డాక్యుమెంట్ అయిన ఒరిజినల్ రిజిష్టర్డ్ క్రయ దస్తావేజు నెం. 2257/2019 (తేది. 18-06-2019)ను జిరాక్స్ కాపీలు తీసుకొనుటకు వెళ్ళుచుండగా ఈ దస్తావేజు పెట్టిన కవరు పోయినది. నా క్లయింటు సదరు ఒరిజినల్ లింకు దస్తావేజు పెట్టిన కవరు కోసం వెతికినారు. అయిననూ దొరకలేదు. వెరిటాస్ ఫైనాన్స్, భీమవరం బ్రాంచి నుంచి నా క్లయింటు రుణాన్ని పొందుచున్నారు. ఒరిజినల్ డాక్యుమెంటు పోయిన దృష్ట్యా ప్రత్యామ్నాయంగా సేల్ డీడ్ 2257/2019 (ది. 18-06-2019) యొక్క సర్టిఫైడ్ కాపీ రుణ మొత్తానికి హామీగా సదరు బ్రాంచ్‌కి అవసరమైన డాక్యుమెంట్స్‌తో పాటు డిపాజిట్ చేస్తున్నారు. కావున ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, సదరు ఒరిజినల్ లింకు డాక్యుమెంట్ కనుగొన్న లేదా దొరికిన వారు ఈ దిగువ ఇవ్వబడిన చిరునామాకు లేదా పైన తెలియపర్చిన నా క్లయింటు చిరునామాకు వాపస్ చేయగలరు. ఇంకనూ తెలియజేయునది ఏమనగా ఈ డాక్యుమెంట్ దొరికినవారు ఎవరైన వాటిని వినియోగించిన యెడల చట్టవిరుద్ధమగును మరియు వారిపై అవసరమైన చట్టపరమైన చర్యలు తీసుకొనబడును. కావున ఈ ప్రకటన జారీ చేయడమైనది.

బొక్కా చంద్రశేఖరరావు
అడ్వకేట్ & నోటరీ
తాలూకా ఆఫీసు ఎదురుగా, భీమవరం-534201
ప॥గో॥జిల్లా, సెల్: 9491172663

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, నా క్లయింటు శ్రీ తోట శ్రీదుర్గ ప్రసాద్, తండ్రి: వెంకన్న గారికి తాడిపర్రు గ్రామంలో డాక్యుమెంట్ నెం. 1826/2009 శెటిల్‌మెంట్ దస్తావేజు పొందియుండెను. సదరు ఆస్తిని గృహ నిర్మాణం చేయుట కొరకు వెరిటాస్ ఫైనాన్స్ ప్రైవేటు లిమిటెడ్, తణుకు బ్రాంచి నందు ఋణం తీసుకొనుచున్నాడు. సదరు ఆస్తికి సంబంధించి లింకు డాక్యుమెంట్ ఒరిజినల్ రిజిస్టరు వీలునామా దస్తావేజు నెం. 164/1995. ఈ లింకు ఒరిజినల్ దస్తావేజు (వీలునామా) జిరాక్స్ కాపీ తీసుకొనుటకు వెళ్ళుచుండగా ఈ దస్తావేజు కవరు తప్పిపోయినది. ఎంతో కాలముగా వెతికినా దొరకలేదు. వెరిటాస్ ఫైనాన్స్, తణుకు బ్రాంచి గారి నుండి నా క్లయింట్ ఋణాన్ని వినియోగించుకుంటున్నారు. ఈ ఒరిజినల్ రిజిస్టర్ వీలునామా పోయిన దృష్ట్యా ప్రత్యామ్నాయంగా 164/1995 యొక్క సర్టిఫైడ్ కాపీ ఋణ మొత్తానికి హామీగా సదరు బ్రాంచ్‌కు అవసరమైన అన్ని డాక్యుమెంట్స్‌తో పాటు డిపాజిట్ చేస్తున్నారు. కావున ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, సదరు ఒరిజినల్ రిజిస్టరు వీలునామా డాక్యుమెంట్ కనుగొన్న లేదా దొరికినా వారు ఈ దిగువ ఇవ్వబడిన చిరునామాకు తెలియజేయవలసిందిగా కోరుచున్నాము. ఇంకను తెలియజేయునది ఏమనగా సదరు డాక్యుమెంట్ దొరికినవారు ఎవరైనా దానిని వినియోగించిన యెడల చట్టవిరుద్ధమగును మరియు వారిపై అవసరమైన చట్టపరమైన చర్య తీసుకొనబడును. కావున ఈ ప్రకటన జారీ చేయడమైనది.

ఎ.నాగేశ్వరరావు
అడ్వకేట్ & నోటరీ
తణుకు, సెల్: 91103 82946

మహారాజశ్రీ అదనపు సీనియర్ సివిల్ జడ్జి, ఏలూరు వారి కోర్టులో
ఐ.పి. నెం. 32/2019

బిట్వీన్:
గజ్జల వంశీ -పిటీషనర్/డెబిటర్
మరియు
దరావత్తు రంగారావు మరియు ఇతరులు -రెస్పాండెంట్లు/క్రెడిటర్స్

టూ:
రెస్పాండెంట్లు 14, 18, 20:
ఆర్-14: సిహెచ్.రామకృష్ణ, తండ్రి: నాట్ నౌన్, డోర్ నెం. 19-75, C/o. దివ్యసాయి మారుతీ మోటార్స్ ఫైర్‌స్టేషన్, హీరోషోరూం ఎదురుగా, చింతలపూడి, ఏలూరు జిల్లా.
ఆర్-18: జగన్నాధం మల్లేష్, తండ్రి: (నాట్ నౌన్), డోర్ నెం. 70-115, మశీదు రోడ్డు, ఎలుకుల బజార్, చింతలపూడి, ఏలూరు జిల్లా.
ఆర్-20: నాదా చుట్టమ్మ, భర్త: (నాట్ నౌన్), డోర్ నెం. 11-258, నియర్ యూ.పి.స్కూల్, ఎన్.టి.ఆర్. కాలనీ, చింతలపూడి, ఏలూరు జిల్లా.

పై పిటీషనరు దాఖలు చేసిన డెబిటర్ ఇన్‌సాల్వెన్సీ పిటీషన్‌లో రెస్పాండెంట్లు 14, 18 మరియు 20లకు నోటీసు నిమిత్తం **ది. 13-10-2023వ తేదీకి శ్రీ కోర్టు వారు వాయిదా వేసినారు.** సదరు రెస్పాండెంట్లకు పై పిటీషన్ విషయమై ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల **వాయిదా రోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరై తెలుపుకొనవలెను. లేనియెడల వారి పరోక్షమున విచారించి తీర్మానించెదరని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి అనుమతితో)

ఆచంట వెంకటేశ్వరరావు
స్థలము: ఏలూరు — అడ్వకేట్, ఏలూరు
తేది:26-09-2023 — సెల్: 9440186699